


# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 4 | ఏప్రిల్ | 2023 | పేజీలు :5


## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి



**కేతేపల్లి,ఏప్రిల్ 03,(మనం న్యూస్):** కేతపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ కోరారు.కేతపల్లి మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న సభ ఏర్పాట్లను సోమవారం నాడు స్థానిక నాయకులతో సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆత్మీయ సమ్మేళన సభకు అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులను,కార్యకర్తలను అధిక సంఖ్యలో తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ,జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, హాజరు కానునట్లు తెలిపారు.

## పోలీస్ భద్రత స్కీంతో సిబ్బంది కుటుంబాలకు బాసట: ఎస్పీ



**సూర్యాపేట ఏప్రిల్ 03 (మనం ప్రతినిధి):** పోలీస్ భద్రత స్కీం సిబ్బంది కుటుంబాలకు ఎంతో బాసటగా నిలుస్తుందని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో గరిడేపల్లి పిఎస్‌లో పనిచేస్తున్న ఎఎస్సై జానకిరాములు విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మృతుని కుటుంబానికి పోలీస్ భద్రత పథకం ద్వారా నగదు చెక్కును బాధిత కుటుంబానికి ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అకాల మరణం చెందిన పోలీస్ సిబ్బందికి తమ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

**ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఎస్పీ**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్‌కార్యలయంలో ధరఖాస్తు దారుల నుండి ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పిర్యాధులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి పిర్యాధు దారునితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సిబ్బంది ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 12 పిర్యాధులు అందాయని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓ సురేష్‌బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు రాంచందర్ గౌడ్, సెక్షన్ సూపరిండెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

**సూర్యాపేట ఏప్రిల్ 03 (మనం ప్రతినిధి):** గ్రీవెన్స్ డే కార్యక్రమానికి వచ్చే ప్రతి ధరఖాస్తు దారునికి తన సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ కార్యలయంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పిర్యాధు దారుల ధరఖాస్తులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.... స్థానికంగా పరిష్కారం కానీ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంలో భాగంగా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దీంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించబడేందుకు అవకాశం ఉందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్‌డిఓ, తహసిల్దార్‌లకు 28, డిడబ్ల్యూ 2, జిజిహెచ్‌కు 1, డిఆర్‌డిఓ 06, కలెక్టరేట్‌కు 3 ధరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి అర్హతమేరకు త్వరితగతిన పరిష్కరమార్గం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు,

**దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి ఆర్పించిన మంత్రి**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశాయాలను ఆధర్శంగా తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅథితిగా పాల్గోన్నారు. అనంతరం కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనను చేసి, జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధనపుకలెక్టర్ హేమంత్ కేశవ్, బిసి అభివృద్ధి అధికారి అనసూయ, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు. పెన్ పహడ్‌లో ప్రజలకు కొరకు తమ జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని స్థానిక ఎమ్మార్వో శేషగిరి రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యలయంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్, డీటి పద్మ, ఎంఈఓ రవి, ఏపిఓ రవి, ఎపిఎం అజయ్, ఆర్ఐ మట్టయ్య, స్వప్న, వెంకన్న, మధు, తదితరులు పాల్గోన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

**– జగిని టెక్స్ టైల్స్ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ముందు చలి వేంద్రం ఏర్పాటు : ఎస్పి అపూర్వ రావు**

**నల్గొండ, ఏప్రిల్ 3(మనం ప్రతినిధి ) :** వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం జగిని వారు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ అపూర్వా రావు పేర్కొన్నారు. జగిని టెక్స్ టైల్స్, జగిని డెంటల్ కేర్ సంస్థల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించి ఆమె మాట్లాడారు. సమాజ సేవా కార్యక్రమాలలో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న నిరంతరం ముందుండడం అభినందనీయమన్నారు. వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుతో పాటు బారికేడ్లు ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతూ పట్టణ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని అభినందించారు. వేసవి కాలంలో రోడ్లపై వెళ్లే పాదచారులు, వాహనదారులతో పాటు వివిధ పనుల నిమిత్తం ఎస్పీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. రాబోయే రోజులలో ఎండలు మరింత పెరిగే పరిస్థితి ఉన్న క్రమంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్య పరిరక్షణ చూసుకోవాలని సూచించారు. జగిని సంస్థల సేవలు మరింత విస్తరించాలన్నారు. జగిని సంస్థల లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న, డిఎస్పి నర్సింహా రెడ్డి, సిఐ ఆది రెడ్డి, సిఐ గోపి, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, జగిని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రోక్తంగా నిత్య పూజలు

**స్వామివారి నిత్య రాబడి 30,11,789**

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 3 (మనం న్యూస్):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. స్వామివారి సన్నిధిలో సోమవారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో ఆరంభమైన నిత్యారాధనలు రాత్రివేళ శయనోత్సవాలతో ముగిసాయి. గర్భాలయంలోని మూల మూర్తులను ప్రతిష్టా అలంకార మూర్తులను అర్చక స్వాముల వేదమంత్ర పఠణాలు మంగళ వాయిద్యాలు నడమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి వారు అమ్మవారికి సహస్రనామ పఠణాలతో తులసి అర్చనలు నిర్వహించారు. అష్టభుజ ప్రాకారమంతకంలో విశ్వక్సేనుడికి తొలి పూజతో సుదర్శనరసింహ హోమం నిత్యతిరుకల్యాణములను ఆగమశాస్త్రం రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చన అష్టోత్తర పూజలు పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన శ్రీ శ్రీ పర్వత వర్ధినిరామలింగేశ్వర స్వామికి ముఖమండపం లో స్పటిక రామలింగేశ్వరుడికి పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతమంటపాలలో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. స్వామివారి అనుబంధ ఆలయం పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగాయి...... స్వామివారి నిత్య రాబడి 30,11,789యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 30,11,789 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న నకిరేకల్ ఏంపీపి

**కేతేపల్లి,ఏప్రిల్ 03,(మనం న్యూస్):** మండల సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై అధికారులతో ఏంపీపి చర్చించారు. ఐకేపి అధికారులు మరియు సిబ్బంది రైతులు ధాన్యం పోయడాకి త్వరితగతిన స్థలాలు ఏర్పాటు చేయాలని, ఐకేపి సెంటర్ల నిర్వహనపై తన రోజువారి పర్యవేక్షణ వుంటుందని,ధాన్యం కొనుగోలు విషయంలో ఏఒక్క అధికారి నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని సంబందిత అధికారులకు ఏంపీపి సూచించారు. వేసవి కాలం కనుక గ్రామాల్లో నీటి ఎద్దడితలెత్తకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది అలర్టుగా వుండాలి, నీటిసమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావలని సంబందిత అధికారులను అదేషించిన



ఏంపీపి.ఈకార్యక్రమంలో ఏండివో అండాలు , జడ్పి కోఆప్షన్ సభ్యుడు జాన్ శాస్త్రి, మండలంలోని అన్నిశాఖల అధికారులు, మండలంలోని గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్ లు, మండలపరిషత్ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఉచిత చల్లటి తాగు నీటి సరఫరా

**పిఏ పల్లి, ఏప్రిల్ 3(మనం న్యూస్) :** సిఎస్ ఫౌండేషన్ సౌజన్యంతో, టెన్త్ విద్యార్థుల పరీక్ష సమయం వేల, చైర్మన్ గోలి యాదగిరి పీఏ పల్లి మండల కేంద్రంలోని,మోడల్ స్కూల్, హై స్కూల్లలో ఎగ్జామినేషన్ సెంటర్స్ వద్ద ,విద్యార్థులకు, చల్లటి త్రాగునీటి సౌకర్యాన్ని కలిగించారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్య లక్ష్యంగా, పాఠశాలలో అనేక రకాల కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టైన పదవ తరగతి పరీక్షలలో, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి, 10/10 గ్రేడ్ సాధించే విధంగా, విద్యార్థులనుప్రోత్సహిస్తున్నారు. ' దేవరకొండ నియోజకవర్గ లోని, పీఏ పల్లి, మల్లెపల్లి, నేరేడు కొమ్ము, దేవరకొండ, డిండి, సాగర్ లోని గుర్రంపోడు తదితర మండలాల లోని ప్రభుత్వ పాఠశాలల్లో, చదివే విద్యార్థులకు, గత నెల రోజులుగా, అనేక కార్యక్రమాలు తీసుకొని, ఆ కార్యక్రమం లో భాగంగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సన్మానిస్తూ సత్కరిస్తూ విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేసుకొని, ప్రోత్సహిస్తూ. ఎగ్జామినేషన్ స్టేషనరీ మెటీరియల్ అందజేయడం జరిగింది.



ఈరోజు టెన్త్ పరీక్షలకు ప్రారంభం రోజు కావడంతో, విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ, వారికి చల్లటి మంచినీటి సదుపాయం కలగజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గిరితో పాటు సభ్యులు, గోలి ఈశ్వర్, మారేపల్లి హరిబాబు, మూడవత్ నితిన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# చిరు తృణధాన్యాల ప్రాముఖ్యతను వివరించిన ఐసిడిఎస్ అధికారులు

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ శ్రీ వేమూరి అభిరామేశ్వరరావు ఆదర్శ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఐసిడిఎస్ అధికారులు చిరుధాన్యాలు త్రుణధాన్యాల యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ, కిషోర్ బాలికలలో రక్తహీనత వల్ల కలుగుతున్న నష్టాన్ని తెలియపరిచారు. రక్తంలో హిమోగ్లోబిన్ పెరగడానికి చెడు కొలెస్ట్రాల్ లాంటివి రాకుండా ఉండటానికి పురాతన వంటకాలు చాలా మేలు అయినవని ఆనాడు వారు ప్రాధాన్యత మించిన చిరుధాన్యాల యొక్క ప్రాధాన్యతను వివరించి పోటి నిర్వహించడం జరిగింది. పోటీలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ




గంధం పద్మావతి అంగన్వాడి సూపర్వైజర్ వెంకయ్యమ్మ గౌస్య బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు శంకరయ్య తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# ఆర్థిక సహాయం అందజేత

## ..ఆపదలో అదుకున్నవారే చైర్మన్ ముత్తు

**చింతపల్లి ఏప్రియల్ 3(మనం న్యూస్):** మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన ఉడుతల కావ్యకు ఇద్దరు చిన్న పిల్లలతో కూలి పని చేసుకుంటూ జీవితం సాగిస్తుంది. ఈ మధ్య కాలంలో కువూరుడికీ ఆరోగ్యం క్షణించందిఈ విషయం తెలుసుకున్న పగడాల మోమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు సోమవారం ఆమెకు రూ.10000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...సమాజంలోని ఆపదలో ఉన్న వారిని గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించి వారి జీవితాల్లో భరోసాగా నిలిచేందుకు ముందుంటానని



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాద్గుల శిరీష, ప్రధాన కార్యదర్శి మొగిలి కిషన్, సభ్యులు బాస లక్ష్మణ్, పుప్పాల పాపయ్య, ప్రవీణ్ రెడ్డి, తిరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ ఐతపాక జంగయ్య తదితరులు ఉన్నారు.

# సి పి ఆర్ ద్వారా గుండెపోటు వ్యక్తిని బతికించవచ్చు



**గుండాల, ఏప్రిల్ 3(మనం న్యూస్):** గుండెపోటుకు గురైన వ్యక్తిని వెంటనే ప్రథమ చికిత్స సి పి ఆర్ ద్వారా బ్రతికించవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హైమావతి తెలిపారు సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వ్యక్తికి పల్స్ పడిపోవడం స్ప ృహ కోల్పోవడం జరుగుతుందని అలాంటి వారికి వెంటనే ఛాతి భాగంలో 30 సెకండ్ల పాటు రెండున్నర అంగుళాల లోతుతో బలంగా చేతులతో అదమడం చేయాలని శ్వాస కూడా అందించాలని దీని ద్వారా వ్యక్తి స్ప ృహలోకి వచ్చిన వెంటనే 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ తాసిల్దార్ జ్యోతి ఎంపీడీవో శ్రీనివాస్ సర్పంచ్ చిన్నం వరలక్ష్మి ప్రకాష్ ఎంపిటిసి కుంచాల సుశీల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**గుండాల, ఏప్రిల్ 3(మనం న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 96వ జయంతిని పురస్కరించుకొని సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ పూలమాలలు వేసి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ ఎంపీటీసీ కుంచాల సుశీల మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి షర్ఫుద్దీన్ ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపి ఓ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# దుర్వాసనతో ఇబ్బందులు

**చింతపల్లి ఏప్రియల్ 3(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్) 13 వార్డులో మసీద్ వద్ద మురికి కాల్వలో మురికి నీరు చెత్తా చెదారం పెరుకపోయింది. వెంటనే సర్పంచ్ కార్యదర్శి స్పందించి పేరుకపోయిన మురికి నీటిని శుభ్రపరిచి సమస్య పరిష్కారించాలని ముస్లీం మైనార్టీ సోదరులు కోరుతున్నారు. ఈ మేరకు పవిత్రమైన రంజాన్ మాసంలో దుర్వాసన వస్తోందని వెంటనే సమస్య పరిష్కారించాలని ఎండి.రషీద్ తెలిపారు.



# బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమాండెంట్ బ్రహ్మాచారి

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 3 (మనం న్యూస్) :**

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ భద్రతను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడానికి నేటి వరకు ఉన్నటువంటి డిప్యూటీ కమాండెంట్ చంద్రశేఖర్ బదిలీపై హైదరాబాద్ హైకోర్టుకు వెళుతుండగా వారి స్థానానికి డిప్యూటీ కమాండెంట్ కే బ్రహ్మాచారిని కేటాయించారు. బ్రహ్మాచారిమంగళవారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. అందులో భాగంగా ఎస్పీఎఫ్ కార్యాలయంలో అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్ కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమాండెంట్ బ్రహ్మాచారి కి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఇరువురిని ఎస్పీఎఫ్ సిబ్బంది శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగింది.



# ఛలో ఢిల్లీ ని జయప్రదం చేయండి

**హాలియా, ఏప్రిల్ 3(మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను, రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక అఖిల భారత సంఘాల పిలుపులో భాగంగా ఈనెల 5 తారీకున తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ కోరారు. బిజెపి ప్రభుత్వంలోని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 8 ఏళ్లలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేకపోయారని, నల్లధనం, యేటా రెండు కోట్ల ఉద్యోగాలు,నోట్ల రద్దు, జీఎస్టీ, పెట్రోల్ డీజిల్, అధిక ధరలు, అప్పులు, పేద ప్రజలపై భారాలు పెంచి, అంబానీ ఆదానీలకు భారీగా సంపద పెంచుతున్నారని వారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పి, అన్ని రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ, దేశ రక్షణను గాలికి వదిలేస్తున్నారని వారన్నారు. కార్మిక చట్టాలు రక్షించుకోవడం కోసం, రైతు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించి, కొనుగోలు గ్యారెంటీ చేయాలని, ప్రతి ఒక్కరికి పని,పనికి తగ్గ కనీస వేతనం కార్మికుల రైతుల వ్యవసాయ కార్మికుల ప్రయోజనాల కోసం జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ిసిఐటియు జిల్లా నాయకులు ముత్యాల కేశవులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగులో అధిక లాభాలు

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



**మోత్కూర్, ఏప్రిల్ 3(మనం న్యూస్) :** మోత్కూరు మండలం కొండగడప(జటంగిబావి) గ్రామ రైతు జటంగి ప్రశాంత్ వ్యవసాయ క్షేత్రంలో 3.5 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొదటి మొక్కను నాటిన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి అనంతరం రైతులకు అవగాహన సదస్సును నిర్వహించి ఆయిల్ పామ్ సాగులో మెళుకువలు,సాగు వలన కలిగే లాభాలు రైతులకు వివరించారు.ఆయిల్ పామ్ సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగును విస్తరణకు శ్రీకారం చుట్టారనిరైతులు మూస పద్ధతిలో ఒకే పంట కాకుండా కాలానికి మరియు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శ్రమ తక్కువగా ఉండి అధిక ఆదయనిచ్చే పంటల వైపు రైతులు అడుగులు వేయాలని అలా చేసినప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు.అలాంటి వాటిలో ముఖ్యమైన పంట ఆయిల్ పామ్ సాగు దీనిలో శ్రమ తక్కువగా ఉంటుంది కూలీల అవసరం పెద్దగా ఉండదు అలాగే చీడపీడల బెడద కూడా ఉండదు పండించినటువంటి పంటను అమ్మటానికి దళారీ వ్యవస్థ ఉండదు ఆయిల్ ఫెడ్ సంస్థ నే కొనుగోలు చేస్తుంది దానితోపాటు పంటను ఫ్యాక్టరీ దగ్గరకు తీసుకువెళ్లేందుకు రవాణా ఖర్చులు కూడా ఇవ్వటం జరిగింది కావున రైతులందరూ ఆయిల్ పామ్ సాగువైపు దృష్టి పెట్టాలని అన్నారు.మన జిల్లా,మండల ప్రజలకు ఈ పంట కొత్తదని ఎలాంటి అపోహలకు గురి అవ్వద్దు.ఆయిల్ ఫెడ్ సిబ్బంది అందుబాటులో ఉంటూ మీకు ఆయిల్ పామ్ సాగులో సలహాలు సూచనలు ఇస్తుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో...రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొంద సోంమల్లు, దండేబోయిన, వెంకన్న,లెంకల వేణు,అంబటి నర్సయ్య,దండేబోయిన నాగరాజు,దొండ నర్సయ్య,కొమ్మూరి యాదిరెడ్డి,కాలం నరేందర్ రెడ్డి,భాస్కర్,ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్ ఆఫీసర్ మమత మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ స్టాడింగ్ కౌన్సిల్గా లావణ్య నియామకం

## హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

**చింతపల్లి ఏప్రియల్ 3(మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాల్ స్టాడింగ్ కౌన్సిల్ (ట్రేజర్గా చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచా యతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన మాస లావణ్య నియమించారు. లావణ్య రంగారెడ్డి జిల్లా కోర్టులో 14 సంవత్సరాలుగా బాధ్యతాయుతంగా న్యాయవాదిగా పని చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని 37 మున్సిపాలిటీలకు స్టాడింగ్ కౌన్సిల్గా నియమిస్తూ ప్రభుత్వం తరపున తెలంగాణ న్యాయశాఖ కార్యదర్శి నరసింహారావు ఉత్తర్వులు జారీ చేశారు.

**.....లావణ్య విద్యాభ్యాసం.....**

మాస లావణ్య పట్టుదలతో డిగ్రీ, ఎల్ఎల్బీ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తి చేసింది. అనంతరం ఆమె న్యాయవాది వృత్తిని ఎంచుకొని రంగారెడ్డి జిల్లాలో 2006 నుంచి 14 సంవత్సరాలుగా పని చేశారు. లావణ్యను కౌన్సిల్గా(ట్రేజర్గా) నియమించడం పట్ల ప్రజా ప్రతినిధులు చరవాణీ ద్వారా కాల్ చేసి అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో లావణ్య మాట్లాడుతూ.....సమాజంలో అన్నీ వర్గాల ప్రజలకు తన వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారం అందించుటకు కృషి చేస్తానన్నారు. తనను స్టాడింగ్ కౌన్సిల్గా నియమించిన సీఎం కేసీఆర్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్, తన్నీరు శ్రీరాంగరావు, రాజేశ్వర్రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ మాతృమూర్తి మృతి

## పరామర్శించిన ఎమ్మెల్యే సునీత

**గుండాల, ఏప్రిల్ 3(మనం న్యూస్) :** మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాతృమూర్తి బూడిద సత్తెమ్మ 85 ఆదివారం రోజున స్వగ్రామం పొరపల్లి గ్రామంలో మృతి చెందారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై సత్తెమ్మ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిక్షమయ్యగౌడును వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.



# స్పిల్ వే ను పరిశీలించిన చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 3 (మనం న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే పనులను జరుగుతున్న పనితీరును దగ్గరగా ఉండి పరిశీలించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్. నాగార్జునసాగర్ స్పిల్ వే గత మూడు సంవత్సరాల నుండి ప్రాజెక్టుకు అధిక వరద నీరు వచ్చి స్పిల్ వే పనులకు ఆటంకం కలగడం వల్ల ఆ పనిని పూర్తి చేయాలనే దృఢమైన నిశ్చయంతో సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో 20 నుండి 30 ఫీట్ల లోతైన గుంతలు, పూడ్చివేసే కార్యక్రమాన్ని దగ్గరగా ఉండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇంటి, పన్నులు చెల్లించండి

**హాలియా, ఏప్రిల్ 3(మనం న్యూస్) :** ఏప్రిల్ 30 లోపు ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ కె.వీరారెడ్డి కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరంకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల అనగా 30/ఏప్రిల్/ 2023 వరకు ఆస్తిపన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# బీఆర్ఎస్ పార్టీ అంటే భరోసా.. రక్షణ.. సంక్షేమం..

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి



**బీబీనగర్, ఏప్రిల్3, (మనం న్యూస్):** మండలంలోని జంపల్లి గ్రామ పరిధిలోని పులిచింత తండాకు చెందిన డి.రాజుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 3 లక్షల 60వేల చెక్కును లబ్ధిదారునికి సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి , రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క జయపాల్ రెడ్డి, ఎంపిటీసీ ముడావత్ వాణి వీరనాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు భరోసాగా కేసీఆర్ కిట్లు.. అక్క చెల్లె చదువులకు గురుకులాలు. పెళ్లి చేసుకున్న ఆడబిడ్డలందరికీ కళ్యాణ లక్ష్మీ.. షాదీ ముబారక్, అవ్వ, తాతలకు ఆసరా పింఛన్లు. రైతన్నకు భరోసా రైతుబంధు.. ఇలా అనేక సంక్షేమాభివృద్ధి పథకాలతో తెలంగాణ ప్రజలకు పెద్దన్నలాగా భరోసా.. రక్షణ.. సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంపల్లి సర్పంచ్ దంతూరి బాలారాజు గౌడ్, నారగొని మహేష్ గౌడ్ , మూడవత్ వెంకట్, నరసింహ, లాలా నాయక్, వేణు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులకు సొంతంగా ఇల్లు కల్పించాలి

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 3 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ హిల్ కాలనీ నాగార్జునసాగర్ డ్యాం సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం ముందు ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులు వారు ఉంటున్నటువంటి నివాస గృహం వారికే సొంతంగా ఇవ్వాలని డిమాండ్ తో కొంతసేపు ధర్నా నిర్వహించారు అనంతరం సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ చొరవతో కొంతసేపు వారి బాధలు తెలుపుకున్న తర్వాత వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నేటి వరకు విశ్రాంత ఉద్యోగులుగా, ఇల్లను ఆక్రమించుకొని అన్యాక్రాంతంగా ఉన్నవారికి మాత్రమే వారి ఇల్లు వాళ్లకి కేటాయించడం జరిగిందని నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి ఇళ్లను సొంతం చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో టి ఎన్జీవో ప్రెసిడెంట్ నాగార్జునసాగర్ జానపాటి రాములు బాలేశ్వర్ రాజా అధికారులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిద్దాం

**– బీయస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్**



**కోదాడ, ఏప్రిల్ 03 (మనం న్యూస్)** :తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిద్దామని బీయస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు.కోదాడ పట్టణంలోని గాంధీ పార్కు వద్ద దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర కీలకమైనదని కొనియాడారు.భూమి కోసం భుక్తి కోసం తరతరాల బానిస బతుకుల విముక్తి కోసం పోరాడి తుపాకీ తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడని కొనియాడారు. కొమరయ్య స్ఫూర్తితో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మనం అదే స్ఫూర్తితో దొరల తెలంగాణను పాతిపెట్టి బహుజన తెలంగాణ సాధించాలని పిలుపునిచ్చారు. నీళ్ళు,నిధులు,నియామకాలు పేరుతో విద్యార్థుల త్యాగాల పునాదుల మీద గద్దెనెక్కిన కేసీఆర్ నీళ్ళు కెసిఆర్ ఫార్మ్ హౌస్ కి,నిధులు ప్రగతి భవన్ కు, నియామకాలు కెసిఆర్ కుటుంబానికి తరలించారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, జిల్లా అధ్యక్షులు బుడిగ మల్లేష్ యాదవ్,నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్,మహిళా కన్వీనర్ వెంపటి నాగమణి,బీవీఎఫ్ కో కన్వీనర్ ముదిగొండ నాగయ్య,నాయకులు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం

**– జిల్లా ప్రాదేశిక సభ్యులు సుబ్బూరు బీరుమల్లయ్య**

**భువనగిరి ఏప్రిల్ 3 (మనం న్యూస్):**



తెలంగాణ రైతాంగ ఉద్యమం లో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య అమరత్వం, త్యాగం నేటి యువతకు ఆదర్శం కావాలని భువనగిరి జిల్లా ప్రాదేశిక సభ్యులు సుబ్బూరు బీరుమల్లయ్య అన్నారు. సోమవారం స్థానిక అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద జరిగిన దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు పాలనలో రజాకార్ల,భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న దొడ్డి కొమురయ్య ను కాల్చి చంపారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతిని మరియు వర్ధంతి ని అధికారికంగా జరుపాలని నిర్ణయించడం పట్ల కృతజ్ఞత తెలియజేస్తున్నారు. ఈ సమావేశం బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రావుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ,ప్రజా, సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, కొడారి వెంకటేష్, బండారు రవివర్ధన్,నల్ల చంద్రస్వామి, ఇటుకల దేవేందర్,కానుగంటి శ్రీ శైలం, వద్దేపల్లి దాస్, బాసాని మహేందర్, చల్లగురుగుల రఘుబాబు,అందె నరేష్, సురుపంగ ప్రకాష్,సుబ్బూరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంతి లేబరేటరీస్ నిర్మాణ పనులను వెంటనే ఆపాలి

**కార్యచరణ రూపొందించిన అఖిలపక్ష నాయకులు**

**మునుగోడు ప్రతినిధి ఏప్రిల్ 03 (మనం న్యూస్)** : గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న కాంతి లాబరేటరీస్ నిర్మాణ పనులు ఆపాలని మండల కేంద్రంలోనీ రైతు వేదికలో సోమవారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.కంపెనీని నిలుపువేయుటకు కార్యచరణ రూపొందించడం కోసం గట్టుప్పల, వెల్మకన్నె, తేరటపల్లి, పుట్టపాక గ్రామాల ప్రజాప్రతినిధులు అఖిలపక్ష నాయకుల సమావేశానికి హాజరై ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీ ఆపడానికి ఉద్యమం చేయాలని అందుకుగాను అఖిలపక్షం ఆధ్వర్యంలో ఫార్మా బాధిత గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించాలని తీర్మానించారు.స్థానిక ఎమ్మెల్యే,జిల్లా మంత్రిని కలిసి వినతి చేయాలని కోరారు.ప్రజా ఉద్యమం ద్వారా ఫార్మా కంపెనీని నిలిపివేసే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు అన్ని పార్టీల మద్దతు కూడగట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఇడం కైలాసం, కర్నాటి మల్లేశం, క్రిష్టాపురం ఎంపీటీసీ సైదులు భీమనపల్లి సైదులు, చాపల మారయ్య, భీమనపల్లి సత్తయ్య, రాపోలు సత్తయ్య, దంతగోని పెద్దులు, భీమగాని మల్లేశం, కొంగరి పాండు, కంప దుర్గయ్య, పిట్ట కృష్ణ, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ

**భువనగిరి, ఏప్రిల్ 3 (మనం న్యూస్):**



సోమవారం నాడు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 52 ఫిర్యాదులు ప్రజల నుండి అందడం జరిగింది. వీటిలో రెవెన్యూ శాఖ 44, అటవీ శాఖ 3, మునిసిపాలిటీ 2, పంచాయతీ, పోలీస్, మైన్స్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేంద్ర రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం. నాగేశ్వరరావు, కలెక్టరేట్ సూపర్డెంట్ నాగలక్ష్మి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపికలో ప్రత్యేక అధికారిని నియమించాలి

**సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్**



**భువనగిరి, ఏప్రిల్ 3(మనం న్యూస్):** భువనగిరి పట్టణం సింగన్నగూడెం లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించుటకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారిని నియమించాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కోరారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించుటకు మొదటి విడతలో పంచాయతీ రాజ్ ఉద్యోగులు,రెండవవిడుత లో రెవెన్యూ అధికారులు విచారణ చేసారని, కానీ వారు సమగ్ర విచారణ చేసి వివరాలు సేకరించలేదని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరు చేయుటకు ప్రత్యేక అధికారిని నియమించి, సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల నిర్వహించిన డ్రా లో అనర్హులకు, స్థానికేతరులకు, ఇళ్ళను కేటాయించారని, కొందరు కౌన్సిలర్లకు , వారి బంధువులకు ఇళ్ళు ఉన్నవారికి కేటాయించారని ఆయన తెలిపారు. ప్రత్యేక అధికారికి, తాము చేసిన సర్వే రిపోర్ట్, అనర్హుల జాబితాను అందజేస్తామని ఆయన అన్నారు. ఇళ్ళులేని అర్హులైన పేద వారికి మాత్రమే డబుల్ బెడ్ రూం ఇళ్ళను కేటాయించాలని, డబుల్ బెడ్ రూం ఇళ్ళను అనర్హులకు కేటాయిస్తే కోర్టు కెళ్ళుతామని ఆయన చేశారు.

# ఢిల్లీకి తరలిన కార్మికులు



**మాడుగులపల్లి, ఏప్రిల్ 3 (మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండలం కుక్కడం విశాఖ లిమిటెడ్ కంపెనీ నుండి సి.ఐ.టి.యు. పర్మనెంట్ వర్కర్స్ కాంటాకట్స్ వర్కర్స్ ఢిల్లీలో ఏప్రిల్ 5 జరగబోయే సిఐటియు మంజుర్ధార్ సంఘర్షణ సంఘీభావగా కార్మికులు బయలు దేరి ఢిల్లీ వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు యల్లయ్య వ విశాఖ ఫ్యాక్టరీ అధ్యక్షుడు ఎస్ కే సయ్యద్ జాన్ , బొంగర్ల సోమయ్య, బెజ్జం సతీష్ , కొండ వీరయ్య , కాంట్రాక్ట్ వర్కర్స్ నుండి అధ్యక్షుడు కోశాధికారి బొంగర్ల శ్రీనివాస్ , గుర్రాల కొండల్ పాల్గొంటున్నారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**100 శాతం హాజరు**



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 4 (మనం న్యూస్):** ప్రశాంతంగా జరిగాయి. సోమవారం పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పరీక్ష సమయం 9 గంటల 30 నిమిషాల లోపే పరీక్షా కేంద్రానికి చేరుకొని తమ హాల్ టికెట్లు నెంబర్ ను విద్యార్థులు ఆత్రుతతో చూసుకున్నారు. యాదగిరిగుట్ట మండలంలో రెండు పదవ తరగతి పరీక్షా కేంద్రాలు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ యాదగిరిపల్లి 200 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరి పల్లి లో 228 మొత్తం విద్యార్థుల సంఖ్య 428 మంది విద్యార్థులకు గాను 428 విద్యార్థులు (100%) హాజరయ్యారని మండల విద్యాధికారి జంగిటి కృష్ణ గారు తెలియజేయడం జరిగింది. ఎమ్మార్వో ఎండిఓ ఎస్త్రు తనిఖీ చేశారని తెలిపారు.రెండు పరీక్ష కేంద్రాలలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మొదటి రోజున తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మంగళవారం హిందీ పేపర్ ఉంటుందని తెలిపారు.

# విద్యార్థులకు సామూహిక అన్నప్రాశన, అక్షరాభ్యాసం



**కోదాడ, ఏప్రిల్ 3(మనం న్యూస్) :** కోదాడ పట్టణంలోని 5.6. 21వార్డులో గల అంగన్ వాడీ కేంద్రం లో సోమవారం విద్యార్థులకు సామూహిక అన్న ప్రాసన,సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్ వాడీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 5,6,21 వార్డు కౌన్సిలర్లలు కందుల చంద్రశేఖర్ కందుల కోటేశ్వరరావు కట్టె బోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అన్నప్రాశన,అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిపించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంగం వాడే కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు కావాల్సిన పోషకాహారం అందిస్తున్నదని తెలిపారు.గర్భిణీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి తెలియజేశారు.గర్భిణీలు ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్ సుమ,ఆర్ పీ అరునాంజలి,ఆశ వర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో... రోగుల అవస్థలు...!

### పేరు నమోదు కేంద్రం వద్ద మండుటెండల్లో బారులు తీరిన జనం
### నిలువ నీడ లేకుండా ఎదురు చూపులు
### వేసవికాలం దృష్ట్యా తాత్కలిక ఏర్పాట్లు చేయాలని కోరుతున్న బాధితులు




**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 03(మనం న్యూస్):** ఎన్నో కోట్లు ఖర్చు చేసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని, కార్పోరేట్‌కు దీటుగా అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్న విషయం విధితమే. అయితే సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వివిధ రకాల ఆరోగ్యపరమైన సమస్యలతో పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి మెరుగైన చికిత్సకోసం ప్రతిరోజు వందల సంఖ్యలో బాధితులు ఇక్కడికి వస్తుంటారు. ఇందులో భాగంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలు మొదటిగా తమ పేరు నమోదు చేసుకునే ప్రక్రియ ఉంటుంది. అయితే పేరు నమోదు కేంద్రం వద్ద వేసవి కాలం కావడంతో సోమవారం మండుటెండల్లో ప్రజలు బారులు తీరిన దృశ్యం కనిపిచింది. అక్కడే కొంతమంది వృద్ధులు... ఎండ తాకిడికి తట్టుకోలేక కొద్దిసేపు ఆపసోపాలు పడ్డారు. ఆ పరిసర ప్రాంతాలలో కనీసం ఎండ తగలకుండా తాత్కలిక ఏర్పాట్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురి కావడం కనిపిచింది.. రోగులకు కనీసం నిల్చునేందుకు నీడ ప్రదేశం చేస్తే తమకు కొంత ఉపశమనం ఉంటుందని కొంతమంది రోగులు అంటున్నారు. తాగేందుకు నీరు, కుర్చునేందుకు కుర్చీలు లేక అపసోపాలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, వికలాంగులు ఎండ తీవ్రతను తట్టులేక ప్రయాసపడుతూ నిలబడటం కనిపించింది. కొంత క్యూల నిలబడలేక పక్కనే ఉన్న చెట్టు కింద సేద తీరుతు తమ వంతు వచ్చేంతవరకు ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా పేరు నమోదు ప్రక్రియ కేంద్రం, రోగులు ఆసుపత్రిలోకి వెళ్లే ప్రవేశమార్గం ఒకే చోట ఉండటంతో బాధితులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలంటు ఇప్పటికే జిల్లా కలెక్టర్ పలు సమావేశాలలో అధికారులకు, ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని తగు సూచనలు చేస్తున్నవిషయం తెలిసిందే. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైన సంబంధిత వైద్య అధికారులు స్పందించి రోగులకు కౌంటర్ వద్ద తాత్కలిక ఏర్పాట్లతో పాటు మంచినీటి సౌకర్యం, కూర్చునేందుకు కుర్చీలను ఏర్పాటు చేసేవిధంగా చర్యలను చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

## .ప్రశాంతంగా పది పరీక్షలు

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 03 (మనం న్యూస్) :** జిల్లా మొత్తంగా నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, డీఈఓ ఆశోక్‌లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రెగ్యూలర్ విద్యార్థులు 12221 మంది ఉండగా ప్రయివేటు విద్యార్థులు 48 ఉండగా ఇందులో రెగ్యూలర్ విద్యార్థులు 12187 మంది హజరు అయ్యారని, 34 మంది గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు 41 మంది విద్యార్థులు హజరైయ్యారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్ష రాశారని, 4 స్వ్కాడ్ బృందాలు పాల్గొన్నాయి. మొత్తం 43 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

**పదిరోజులలో సమధానం ఇవ్వాలి: డీఈఓ**

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయుడు ఎం హరిప్రసాద్ గత నాలుగు సంవత్సరాల ఐదు నెలలు పాఠశాలకు రాకుండా ప్రభుత్వం ఇచ్చు జీతాన్ని తీసుకుంటున్నట్లు తెలిసి అతని నుండి ఈ సంఘటనపై పది రోజులలో సమాధానం ఇవ్వాలని సోమవారం ఒక ప్రకటనలో డీఈఓ ఆశోక్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... ఉపాధ్యాయుడు హరిప్రసాద్ ఎలాంటి అనుమతి లేకుండా 4 సం. 5 నెలలు పాఠశాలకు సెలవులు తీసుకున్నారని, అయితే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి ఒక సం. రానికి మించి విధులకు హజరు కాకపోతే ఆ ఉద్యోగిని రాజీనామ చేసినట్లుగానే పరిగణించాలని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని పది రోజులలో సమాధానం ఇవ్వాలని లేని పక్షంలో సదరు ఉద్యోగి విధుల నుండి ఏలాంటి విచారణ లేదని క్రమశిక్షణ చర్యలను తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

## స్థానికులే ఎమ్మెల్యే కావాలి

**తిరుమలగిరి ఏప్రిల్ 03 (మనం న్యూస్):**

స్థానికులే ఎమ్మెల్యే కావాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకుడు బాషాబోయిన వేణురాజు, సామజిక ఉద్యమకారుడు పులిగిల్ల ప్రియాంకర్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే, అంబేద్కర్‌ల విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... స్థానికులు ఎమ్మెల్యే అయితే ఇక్కడి వనరులను కాపాడుకుంటారని, రెండు పర్యాయలు గెలిచిన గాదరి కిషోర్ కూమార్ సారధ్యంలో మూసి పరివాహక ప్రాంతం బిక్కేరు వాగు నుండి రూ. పది కోట్ల నుండి పదిహేను కోట్ల వరకు దోపిడి చేశారని, ఇది సక్రమంగా వెళ్లినట్లెయితే ప్రభుత్వానికి రూ. 110 కోట్లు ఆదాయం వచ్చేదని పేర్కొన్నారు. తద్వారా ఎంతో అభివృద్ధి జరిగేదని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లులేక ఇబ్బందులు పడుతున్నారని,



ఇప్పుడు ప్రభుత్వం ఇస్తాననంటున్న రూ. 3లక్షలు నిరుపేదలైన వారికి ఎటు సరిపోవన్నారు. దళిత బంధు విషయంలో లబ్దిదారులకు సగం సొమ్ము మాత్రమే అందిందని, మిలిగిన డబ్బును దళారులే కాజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, గణేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపిల సంఘం మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**తిరుమలగిరి ఏప్రిల్ 03 (మనం న్యూస్):** ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని ఐఎంఎ ఫంక్షన్‌హాల్‌లో జరిగే ఆర్‌ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా పదకొండవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం కర పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు పుప్పల లక్ష్మీ నర్సయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి రాజేందర్ సహ అధ్యక్షుడు షేక్ రెహతుల్లా, నాయకులు చిలువేరు చంద్రయ్య, బెల్లం కొండ డాన్, లక్ష్మణ్, రాజబాబురెడ్డి, రమేష్, శ్రీనివాస్, సోమనాయణ, చందర్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.



## కమీషనర్‌ను కలిసిన రజక సంఘం నాయకులు



**తిరుమలగిరి ఏప్రిల్ 03 (మనం న్యూస్):** రజక హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆమనగంటి సైదులు సోమవారం మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి మంజురు కావాల్సిన దోబిగాట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక యూత్ అధ్యక్షుడు పులిమామిడి నాగరాజు, మర్రిపెల్లి సైదులు, మహేష్, కృష్ణ, సోమయ్య, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ



**తిరుమలగిరి ఏప్రిల్ 03 (మనం న్యూస్):**

మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి నూతన పంచాయితీ భవనానికి సోమవారం సర్పంచ్ మహేష్ భూమి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రూ. 20 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. 3 గుంటల భూమిని కేతిరెడ్డి సౌందర్య రాఘవరెడ్డి స్మారకార్థం, సత్యనారాయణరెడ్డి విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రంగమ్మ, వీరశేఖరయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు




**తిరుమలగిరి ఏప్రిల్ 03 (మనం న్యూస్) :**

తిరుమలగిరి మండలంలో సోమవారం ఘనంగా తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యలయం, మున్సిపాలిటీ కార్యలయాల్లో కొమురయ్య చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, వైస్ ఎంపిపి రఘునందన్ రెడ్డి, ఎంపిఓ మారయ్య, సీనియర్ అసిస్టెంట్ శిల్పిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**– పల్లెపల్లెకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**మేళ్ళచెర్వు,ఏప్రిల్3 (మనంన్యూస్):** అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని దేశం యావత్ తెలంగాణ రాష్ట్ర పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. కళాకారుల, గిరిజన సాంప్రదాయ నృత్యాలతో బీఆర్ఎస్ కార్యకర్తలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఆత్మీయ సమ్మేళనం ఇంఛార్జ్ మెట్టా శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతిప్రేమ చూపిస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలని నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను ఆదాని, అంబానీలకు మోడీ దోచిపెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల వైపు దేశం యావత్ చూస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పల్లెపల్లెన ప్రతిఇంటికి తీసుకెళ్ళాలన్నారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలమని తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ. 3500 కోట్ల రూపాయలతో మూడున్నర సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మండవ వెంకటేశ్వర్లు నియామకం



**హుజూర్‌నగర్,ఏప్రిల్3 (మనంన్యూస్):** హుజూర్‌నగర్ నియోజకవర్గ అంసెబ్లీ కోఆర్డినేటర్‌గా గరిడేపల్లి మండలం తాళ్ళమల్కాపురం గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర నాయకులు మండవ వెంకటేశ్వర్లును నియమించి సోమవారం తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని అన్ని మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి టీడీపీ నాయకులందరిని సమన్వయం చేస్తూ పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన టీడీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ముఖ్యనాయకులకు కృత జ్ఞతుల తెలిపారు. మండవ వెంకటేశ్వర్లు టీడీపీ హుజూర్‌నగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా నియమించబడం పట్ల టీడీపీ పట్టణ కమిటీ కన్వీనర్ కొమ్మగాని వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మీసాల సైదులు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కస్తాల కనకరత్నం, నర్సింహరావు, నాగునాయక్‌లు హర్షం ప్రకటించారు.

## పీఏసీఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ లక్ష్మమ్మకు సన్మానం



**హుజూర్‌నగర్,ఏప్రిల్3,మనంన్యూస్ః**

హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాతృమూర్తి దొంతగాని లక్ష్మమ్మను మంగళవారం పీఏసీఎస్ పాలకవర్గం ఆద్వర్యంలో శాలువ, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ మాట్లాడుతూ..... రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సహకరించాలని రైతులకు సహకార సంఘంకు పూర్తిస్థాయిలో మార్కెట్ ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో పులిచింతల నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, డైరెక్టర్లు జక్కుల మల్లమ్మ, దేవరం మల్లిశ్వరి, కందుల పద్మ, మీసాల శ్యామ్, దుగ్గి బ్రహ్మం, కటారి శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, లచ్చిరాం నాయక్, గోసుల శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర భోజనం హోటల్ ప్రారంభం

**గరిడేపల్లి, ఏప్రిల్3,మనంన్యూస్):** మండల కేంద్రంలో నూతనంగా నేరేడుచర్ల రోడ్డుమార్గంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర టీఫిన్ అండ్ భోజనం హోటల్‌ను సోమవారం సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి-సరిత దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... లాభాపేక్షతో కాకుండా మంచి రుచిశుచికరమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు



## అంగన్‌వాడి కేంద్రాలలో పోషన్‌పక్వాడ



**హుజూర్‌నగర్,ఏప్రిల్3,మనంన్యూస్ః** పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రాలు 5,7,10లలో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోరబాలికలకు పోషణ విలువలు, పౌష్టికాహర పంపీణీ పై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఇట్టిమల్ల రేణుక, మీసాల నాగమణి, ఆకుల రజిని మాట్లాడుతూ.... పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి ఆవకాశాన్ని గర్భిణీలు, కిషోరబాలికలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం

**– మొత్తం విద్యార్థులు– 744**

**– హజరైన విద్యార్థులు– 742**

**హుజూర్‌నగర్ , ఏప్రిల్3,మనంన్యూస్ః** 2023 విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. హుజూర్‌నగర్ పట్టణంలోని 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిలో మొత్తం 744మంది విద్యార్థులు హజర్ కావాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్ కావడంతో 742మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు మండల విద్యాధికారి సైదానాయక్ తెలిపారు.

